విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 30 జనవరి 2025 8 పేజీలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (శ్రీహరికోట) నుండి బుధవారం ఉదయం 06.23 నిమిషాలకు ప్రయోగించిన జిఎస్ఎల్వి- ఎఫ్ 15 రాకెట్ ద్వారా ఎన్విఎస్ -02 ఉపగ్రహాన్ని విజయవంతముగా అంతరిక్ష కక్షలోకి ఇస్రో ప్రవేశపెట్టింది. అనంతరం ఇస్రో చైర్మన్ నారాయణన్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. షార్ సెంటర్లోని మీడియా భవన్‌లో ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ ఈ ప్రయోగం విజయవంతం కావడానికి ఇస్రో శాస్త్రవేత్తలు, ఇస్రో ఉద్యోగస్తుల కృషి ఫలితమన్నారు.

- వివరాలు మెయిన్‌లో

సెంచరీ సాధించిన ఇస్రో

- జిఎస్ఎల్వి-ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం విజయవంతం
- త్వరలో మానవ రహిత గగన్ యాన్ ప్రయోగం

తిరుమల ఘాట్లపై ...

టిటిడి కొత్త నిర్ణయం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది మంగళ వారం నాడు 70, 610 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు వారిలో17,310 మంది తలనీలాలు సమర్పించారు ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.78 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లో కంపార్ట్మెంట్ లో వేచి ఉండనక్కర్లేదు భక్తులు నేరుగా క్యూలైన్ ద్వారా స్వామివారి దర్శనానికి వెళ్లొచ్చు టికెట్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామి వారి దర్శనా నికి 7 నుంచి 9 గంటల సమయం పట్టింది క్యూ లైన్ లో ఉన్న వారికి టిటిడి సిబ్బంది శ్రీవారి సేవకులు అల్పాహారం పాలు మంచి నీరు పంపిణీచేశారు. తిరుమల ఘాట్ రోడ్డుపై టీటీడీ అధికారులు కొత్త నిర్ణ యం తీసుకున్నారు సుందరీ కరణకు సంబంధించిన పనులను 2

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ కుంభకోణంపై

ప్రభుత్వ వైఖరి ఏమిటి?

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వ మంటే ఇచ్చేకి చేతగాని రెవెన్యూ అధికారులు ఇలాంటి పెద్ద నాయకులకు దాసోహం ఎలా అయ్యారు. ఫారెస్ట్ భూములుకు ఆనుకొని వ్యవసాయం చేస్తా ఉంటే వారిపై ఫారెస్ట్ అధికారులు కేసులు పెడుతున్నారే.. మరి ఫారెస్ట్ భూములను పెద్దిరెడ్డి ఆక్రమించుకొని విలాసమైన భవనాలు పెద్దపెద్ద షెడ్లు తారు రోడ్లు వేసుకొని వ్యాపారం చేస్తుంటే ఫారెస్ట్ అధికారులకి ఇది కనిపించలేదా అని దుయ్యబట్టారు. స్వయాన స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా భూ పంపిణీలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం ఆముటూరు గొల్లపల్లిలో వేయి ఎకరాల భూములకు పట్టాదారు పాసు బుక్కులు 2

టీటీడీపై తప్పుడు ప్రచారం

- చాగంటి దర్శన విషయంలో ఆ ఛానల్ పై కేసు నమోదు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల ఆలయం టిటిడి పై తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ 2

అవి అటవీ భూములు కాదు ... కొనుగోలు చేశాం

చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు : అటవీ భూమి కబ్జా ఆరోపణలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం మంగళంపేట అటవీ ప్రాంతంలో పెద్దిరెడ్డి కుటుంబం 75 ఎకరాలు భూములు ఆక్రమించిందని వచ్చిన ఆరోపణలపై మాజీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి స్పందించారు. తిరుపతిలో బుధవారం సాయంత్రం 2లో

కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే

పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తాం

- ఏఐటీయూసీ సీనియర్ నాయకులు తులసేంద్ర, జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ
- ఫిబ్రవరి 12 నుండి సమ్మెకు పిలుపునిచ్చిన కార్మిక నాయకులు

- వివరాలు 2లో

టిటిడి కొత్త నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి) మొదలుపెట్టారు ఈ క్రమంలో తిరుమల తిరుపతి మొదటి ఘాట్ రోడ్డు లో హై ఫోకస్ ల్యాంప్స్ ను ఏర్పాటు చేశారు దీనివల్ల రాత్రివేళ తిరుమలగిరులు మరింత శోభాయ మానంగా కనిపిస్తాయి తిరుమల నుండి తిరుపతికి ప్రయాణించే మొదటి ఘాట్ రోడ్ లోని చివర్లో ఉన్న గరుడాద్రి పర్వత శ్రేణులు వద్ద హై ఫోకస్ ల్యాంప్స్ ను టీటీడీ విద్యుత్ విభాగం ఏర్పాటు చేసింది. గతంలోను ఈ ఏర్పాటు ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల మధ్యలో ఇది పూర్తి స్థాయిలో అమలు కాలేదు తాజాగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు దీన్ని పునరుద్ధించడానికి చొరవ తీసుకున్నారు ఫలితంగా రాత్రివేళ స్వర్ణ కాంతు లీనుతూ కనువిందు చేస్తున్నాయి తిరుమలగిరులు ట్రైల్ రన్ లో భాగంగా మొదటి దశలో ఆరు ఫోకస్ లైట్లు లను వినాయక స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ వైఖరి ఏమిటి?

(మొదటి పేజీ తరువాయి) దళితులకు, గిరిజనులకు, బీసీలకు పంచాడు. ఆ భూములను దళితులు, గిరిజ నులు సాగు చేసుకుంటే కేసులు పెడుతున్నారు. ఈ ఫారెస్ట్ అధికారులు మరి పెద్దిరెడ్డి పైన కేసులు పెట్టారా. కె.వి.పురం మండలం కొండల ఆధారంలో గ్రామం ఉంది. ఆ గ్రామం ఆనుకొని వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పైన ఫారెస్ట్ భూమి అని కేసులు పెట్టారు. మరి రామచంద్ర రెడ్డిపైన ఎందుకు కేసు పెట్టలేదు. ఈ భూ కుంభకోణంపై సమగ్ర విచారణ చేసి భూములను స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలి లేదా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు.

అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలి: భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నది 23 ఎకరాలైతే ఈరోజు 75 ఎకరాలు ఆన్‌లైన్‌లో ఎలా ఎక్కింది.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎవరు అమ్మారు.. ఎప్పుడు అమ్మారు.. వారికి ఎలా భూమి వచ్చింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అమ్మినవారికి వంశపారంపర్యంగా భూమిచ్చిందా లేదా కొనుగోలు చేసినవారా భూమి కొనుక్కున్నవారు పెద్దిరెడ్డికి కమ్మేరా లేదా పెద్దిరెడ్డి రికార్డులో తప్పుడు లెక్కలు ఎక్కించారా దీన్ని పూర్తి వివరాలు బయటపెట్టాలి. కూటమి ప్రభుత్వం అవినీతిపరులను భూకబ్జాదారులను ఏరిపారేస్తాం అని ప్రకటనలు చేస్తున్నారు పరిపాలన పరంగా చర్యలు ఉంటాయా అని ప్రశ్నించారు.

ఫారెస్ట్ మంత్రి పవన్ కళ్యాణ్ దీనిపైన స్పందించాలి: మిథున్ రెడ్డి పైన భూమి ఎలా పేరు మారింది, సబ్ డివిజన్ ఎందుకు చేశారు, సబ్ డివిజన్ చేయమని చెప్పింది ఎవరు అని ప్రశ్నించారు. పేరడంగుల్లో ఉండేది 23 ఎకరాలైతే ఆన్లైన్లో 75 ఎకరాలలో వచ్చింది.. దీనికి ఆనుకొని మరళా 30 ఎకరాలు ఆక్రమణకు గురైందా లేదా చుట్టుపదుదుగులు ఎందుకు ఫినిషింగ్ చేశారు.. దీని కరెంటు ఎలా వచ్చింది. ఈ భూముల దగ్గరకు తారు రోడ్డు ఏ నిధులతో వేశారు.. తారు రోడ్డు వేయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు.. తారు రోడ్డు వేయడానికి ఫారెస్ట్ అనుమతి ఉన్నదా.. గెస్ట్ హౌస్ కట్టుకోవడానికి అనుమతి ఉందా.. 400 నుంచి 500 పశువులు ఉండడానికి షెడ్ వేయడానికి అనుమతి ఉన్నదా.. ఈ షెడ్డుకు లోన్ ఇచ్చారా ఇచ్చుంటే ఎలా ఇచ్చారు. వీటన్నిటినీ కూటమి ప్రభుత్వము చూస్తూ ఎలా వుందనీ రామా నాయుడు ఒక ప్రకటనలో తెలియచేశారు. భూ కబ్జా దారుల పై చర్యలు తీసుకోక పోతే సిపిఐ పోరాటం చేసి పేద రైతులకి భూములను పంచుతామని హెచ్చరించారు.

టీటీడీపై తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి) ఛానల్స్ పై కేసులు నమోదయ్యాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చారు. అయితే ఆయనకు సరైన దర్శనం వసతుల విషయంలో టిటిడి తగిన ఏర్పాట్లు చేయలేదని మూడు యూట్యూబ్ ఛానల్స్ ప్రచారం చేశాయి ఆ మూడు యూట్యూబ్ ఛానల్స్ టిటిడి పై తిరుమల ఆలయం పై తప్పుడు ఆరోపణలు చేశారని చర్యలు తీసుకోవాలని టీటీడీకి చెందిన పురాణ ఇతిహాసాల ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఏపీఎన్ఎస్ విభీషణ్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు ఆ మూడు యూట్యూబ్ చానల్స్ పై కేసు నమోదు చేశారు చాగంటి కోటేశ్వరరావుకు అవమానం అంటూ ప్రచారం జరగడంతో టిటిడి కూడా స్పందించింది ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మర్షి డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రతి ఏడాది జనవరి మాసంలో తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఇందులో భాగంగా జనవరి 14 న శ్రీవారి దర్శనం జనవరి 16వ తేదీ సాయంత్రం తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రవచనాలు ఇచ్చేందుకు2024 డిసెంబర్ 20న టీటీడీ ప్రోస్టింగ్ ఇచ్చింది డాక్టర్ చాగంటి కోటేశ్వరరావుకి ఉన్న కేబినెట్ ర్యాంక్ ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం జనవరి 14న శ్రీవారి దర్శనం ఏర్పాట్లు చేసింది అందులో భాగంగా రామ్ భగిచా గెస్ట్ హౌస్ నుంచి శ్రీవారి ఆలయానికి వారిని తీసుకెళ్లేందుకు బగ్గీస్ ను శ్రీవారి ఆలయానికి బయో మెట్రిక్ ద్వారా అనుమతించేందుకు టిటిడి ఏర్పాట్లను చేసింది అయితే వయసు రీత్యా శ్రీవారి ఆలయానికి బయోమెట్రిక్ ద్వారా వెళ్లే సదుపాయం ఉన్న వారు సున్నితంగా తిరస్కరించడం జరిగింది పలువురు ప్రముఖులు సాధారణ భక్తుల తరహాలోనే వైకుంఠం కాంప్లెక్స్ నుండి శ్రీవారి ఆలయానికి చేరాలని వారే స్వయంగా సూచించారు వారి సూచనల మేరకు వారే స్వయంగా వైకుంఠ కాంప్లెక్స్ వద్దకు చేరుకొని శ్రీవారిని దర్శించుకున్నారు అదేవిధంగా జనవరి 8వ తేదీన తిరుపతిలో జరిగిన తోపులాట ఘటన నేపథ్యంలో చాగంటి వారి ప్రవచన కార్యక్రమాన్ని మరో తేదీకి వాయిదా వేస్తే బాగుంటుందని వారి దృష్టికి టిటిడి అధికారులు తీసుకెళ్ళగా ఈ విన్న పాన్ని చాగంటి అంగీకరించారు. తదుపరి వారి అపాయింట్మెంట్ తీసుకొని మరోసారి తీసుకొని ప్రవచనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని అని టిటిడి తెలిపింది వాస్తవం ఇలా ఉండగా బయోమెట్రిక్ ద్వారా కాకుండా వైకుంఠ క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయంలోకి అనుమతించారని చివరి నిమిషంలో పరిపాలన కారణాల రీత్యా చాగంటి గారి ప్రవచనాల కార్యక్రమాన్ని టిటిడి రద్దు చేస్తున్నట్లు టీటీడీని పలుచన చేసేలా వాస్తవాలను వక్రీకరించి అసత్యపు వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని టిటిడి ప్రకటనలో తెలిపింది.

పోరాటం కొనసాగిస్తాం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకై ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బి.తులసేంద్ర, జిల్లా కార్యదర్శి కే.రాధాకృష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అనేక సమస్యలు నెలకొని ఉన్న పరిష్కారం చేయడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పారిశుద్ధ్యంలో పనిచేసే కార్మికులంతా దళిత, బలహీన వర్గాలకు చెందిన వారేనని, వారి పట్ల కార్పొరేషన్ అధికారులు వారి సమస్యలు పరిష్కారం చేయకుండా మురుగు కాలువలు తీస్తున్న భూగర్భ డ్రైనేజీ లో పనిచేస్తున్న కార్మిక వేతనాలను నిర్లక్ష్యంగా కోత కోసి కార్మికులు ఏ నేరము చేయకుండానే వేలాది రూపాయలు రికవరీ చేయడం సమంజసం కాదని వాపోయారు. శానిటేషన్ లో పనిచేస్తున్న డ్రైవర్లని అక్కడ పనిచేయకుండా అధికారుల వాహనాలకు ఉపయోగించుకోవడం వలన పారిశుద్ధ్య వాహనాలకు కొరత ఏర్పడిందని, వాహనాలకు కూడా ఎలాంటి ఇన్సూరెన్స్, సరైన పత్రాలు లేకపోవడం వల్ల డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతూ తోలుతున్నారని అన్నారు. 90 మంది కార్మికులను 12 మాసాలు పని చేయించుకొని జీతాలు ఇస్తామని ఆశ చూపి కౌన్సిల్ ఆమోదం ఉన్న ఆప్కాస్ పేరుతో జీతాలు చెల్లించ లేమని చెప్పడం సమంజసం కాదని పేద దళిత వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమేనని వాపోయారు. 2024, ఫిబ్రవరి, మార్చి జీతాలకు సంబంధించి ఇప్పట వరకు పరిష్కారం కాలేదని, 2024, 25 సంవత్సరముకు సంబంధించి యూనిఫామ్, చెప్పులు, నూనెలు సప్లై చేయడానికి ఇంతవరకు తగిన చర్యలు తీసుకోకుండా అధికారులు కార్మికుల ఆరోగ్యం పట్ల పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఐడి కార్డ్స్ అడుగుతున్నా ఇవ్వలేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఇదిగో అదిగో అని సాకులు చెబుతూనే కాలయాపన చేస్తున్నారని వెలిబుచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు కొరతగా ఉండడం వలన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్లై ఓవర్లపై రాత్రిపూట యంత్రాల ద్వారా శుభ్రపరచాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులందరికి ఇల్లు కట్టుకోవడానికి నివాస స్థలం రెండు సెంట్లు భూమిని మంజూరు చేయాలని అనేకసార్లు పోరాటం చేసిన గత ప్రభుత్వంలో ఇస్తామని నమ్మబలికి మోసం చేశారని, ఈ ప్రభుత్వంలోనైనా అధికారులు కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తిరుపతి దామినేడు వద్ద ఉన్న భూముల్లో మున్సిపల్ కార్మికులందరికీ రెండు సెంట్లు భూమి మంజూరు చేయాలని కోరారు. పై తెలిపిన సమస్యలపై అనేకసార్లు అధికారులకు విన్నవించిన ఏ సమస్య పరిష్కారం చేయలేదని, జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేశారే తప్ప చర్చించిన విషయాలపై ఎలాంటి పరిష్కారం చేయడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకై ఫిబ్రవరి 12 నుండి సమ్మెను కొనసాగిస్తామని, అధికారులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కేవైరాజా, ఎన్ డి రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, వైస్ ప్రెసిడెంట్స్ దొరస్వామి, ఏపీ ప్రదీప్, ప్రధాన కార్యదర్శి తిరుపతి మదన్మోహన్, సహాయ కార్యదర్శులు ఉమాపతి, వంశి, హరికృష్ణ, కోశాధికారి గుర్రప్ప, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

అవి అటవీ భూములు కాదు ...

(మొదటి పేజీ తరువాయి) ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవి అటవీ భూములు కాదన్నారు. తాము ఇరవై ఏళ్ల కిందటే వాటిని ఆ భూములు యజమానుల వద్ద కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్నామన్నారు. అప్పట్లోనే అక్కడ పని చేసే వారి కోసం నిర్మాణాలు చేశామన్నారు. ఇప్పుడు కొత్తగా ఆ భూమిని అటవీ భూమి అని ఆరోపణలు చేస్తున్నారని మండపడ్డారు. ఈ భూములు అటవీ భూములు కాదని గతంలో అధికారులు కూడా నిర్ధారించారని కూడా తెలిపారు. రాజకీయాల్లో వ్యక్తిత్వ హననం చేసేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.తనపై ఇలాంటి కథనాలు రాసిన పత్రికపై తాను ఇప్పటికే యాభై కోట్ల రూపాయలు పరువు నష్టం దావా వేశానన్నారు.ఆ భూములు అడవి మధ్యలో ఉన్నప్పటికీ.. ప్రైవేటు భూములే అనడానికి అన్ని రికార్డులు ఉన్నాయని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. గతంలో పలుమార్లు ఈ భూములపై విచారణ జరిగిందన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు విచారణ కూడా చేశారని కానీ ఎలాంటి అవకతవకలు గుర్తించలేదన్నారు.తనపై పలు రకాల ఆరోపణలు చేస్తున్నారని... కానీ నిరూపించడం లేదన్నారు.మదనపల్లి ఫైల్స్ తగలబడిన కేసులో తనపై ఆరోపణలు చేశారన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇసుక స్కామ్ లో పెద్దిరెడ్డి నలభై వేల కోట్లు దోచేశారని ఆరోపణలు చేశారని ..కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే నేపాల్ లో ఎర్రచందనం దొరికితే.. అది కూడా పెద్దిరెడ్డిదే అధికారంలోకి రాగానే చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఫారెస్ట్ మంత్రి..ఉప ముఖ్యమంత్రి అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదని పెద్దిరెడ్డి ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇలాంటి ప్రచారంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు అందరికీ తెలుసు.ఎన్నికల సందర్భంగా చెప్పిన ప్రకారం..చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలి.రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు.చంద్రబాబుకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారు.ఏపీలో వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం.ఎవరు పార్టీలో ఉన్నా, లేకున్నా వైసీపీ అధికారంలోకి వస్తుంది. వైఎస్ జగన్ నాయకత్వంలో మళ్ళీ అధికారం ఖాయం. క్యాలెండర్ ఇచ్చి పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ ది.కరోనాతో ప్రపంచమంతా అల్లకల్లోలం అయినా కూడా ఎక్కడా పథకాలు ఆపలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



విశాలాంధ్ర-రేణిగుంట: ఈవీఎం గోడౌన్లను ప్రతి నెల నిర్వహించే తనిఖీ లో భాగంగా రేణిగుంట వద్ద గల ఈవీఎమ్స్, వివిప్యాట్ లను భద్రపరిచే గోడౌన్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా షట్టర్లకు వేసిన సీళ్లను, సిసి కెమెరాలను పరిశీలించి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్, నోడల్ అధికారి సుధారాణి, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రసాద్, రేణిగుంట తాసిల్దార్ సురేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా జరిగిన తై అమావాస్య ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అమావాస్య సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. పుష్య మాసంలో వచ్చే అమావాస్యను మౌని అమావాస్య అని, చిల్లంగి అమావాస్య అని అంటారు. తమిళంలో మాత్రం తై అమావాస్యగా పిలుస్తారు. ఈ సందర్భాన్ని పరిష్కరించుకొని స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయానికి సమీపంలోని భరద్వాజ తీర్థానికి తీసుకెళ్లి వివిధ రకాల సుగంధ జలాలతో అభిషేకాలు నిర్వహిం చారు. ఆ తర్వాత అలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పిం చారు. ఉత్సవమూర్తులతో పాటు వేల మంది భక్తులు కూడా కార్యక్ర మంలో పాల్గొన్నారు. సాయంత్రం తర్వాత ఉత్సవమూర్తులను పట్టణ ంలో ఊరేగింపు జరిపి తిరిగి ఆలయానికి తీసుకురావడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, సహా య కమిషనర్ కస్తూరి, ఏఈవోలు లోకేష్ బాబు, నాగభూషణం యా దవ్,ఆలయఆలయ ఇన్స్పెక్టర్ హరిబాబు యాదవ్ కూడా పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయండి: పిడి దయాకర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు సొంత ఇల్లు ఉండాలి అనే సంకల్పంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గృహ సముదాయాలు ఉండాలనే గట్టి సంకల్పంతో నిర్మాణాలు జరుగుతున్నాయని, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని తెలియజేయడంతో బుధవారం ప్రభుత్వ అధికారులు పీడీ దయాకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డి ఈ మోహన్ తదితరులు పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతం, ఊరందరు ప్రాంతంలో ఉన్న లేఅవుట్స్ ను సందర్శించి కాంట్రాక్టర్లకు బిల్లులు బకాయిలు సకాలంలో వస్తాయని ప్రభుత్వ ఆదే శాల మేరకు పనులు నాణ్యత నిర్మాణాలు పాటిం చాలని పూర్తి చేసి లబ్ధిదా రులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ ఇం జనీర్ రమణయ్య, కాంట్రా క్టర్ టిడిపి సీనియర్ నేత రమేష్ నాయుడు, కాంట్రాక్టర్ మేస్త్రి బత్తయ్య పాల్గొన్నారు.

PUBLIC NOTICE

NOTICE DOCUMENTS MISSING

Notice hereby given that 1.The Registered original land document No.4731/2020 pertaining to P.S. Nagaraju 2.SBI-Vkota branch 12725 cheques bearing No.866001 to 866050 and 775552 to 775576 and 775581 to 775650 belonging to P.N Chayaprasad, KGF Main Road, opp market yard, Vkota, Chittoor Dist. Are either found missing or lost at Bethmangala. The Article reports also filed by Mr.P.N. Chayaprasad in Kolar unit under the lost Report No. 1446640/2025. If anybody is found in possession of above said documents, they are requested to handover the same to the undersigned address.

Sd/-

Mr. P.N. Chayaprasad or P.N. Nagaraju
KGF Main Road,Vkota, Chittoor Dist.
Mob: 9441451212.

తిరుపతి ఆటో వర్కర్స్ యూనియన్ 11వ నగర మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర – తిరుపతి: 11వ నగర మహాసభలను జయప్రదం చేయాలని 11 గంటలకు తిరుపతి బైరాగిపెట్టడ కార్యాలయం నందు తిరుపతి నగర ఆటో వర్కర్స్ యూనియన్ పదకొండవ నగర మహాసభల కరపత్రాలను జిల్లా కార్యదర్శి కేతారి రాధాకృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక సుమారు 25 సంవత్సరాల వయసు నుండి 40 సంవత్సరాల వయసు కలిగిన యువకులు, కుటుంబ పోషణ కోసం స్వయం ఉపాధి పొందడానికి ఆటో కార్మికులుగా మారుతున్నారు నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకున్న వారికి ఉపాధి అవకా శాలు కల్పించకపోవడంతో అప్పులు చేసి చదువుకున్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ యువకులు తమ జీవితాలను కార్మికులుగా మారుతున్నారన్నారు. ఫిబ్రవరి 25వ తేదీన జరిగే మహాసభలలో డ్రైవర్ల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొనుటకు ఈ మహాసభలు తోడ్పడుతాయని తిరుపతి నగరంలో ఉన్నటువంటి ఆటో ఓనర్లు మరియు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పురుషోత్తం రెడ్డి ఎన్ శివ నగర ఐఏటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఏవై రాజా ఎన్.డి.రవి ఆటో వర్కర్స్ యూని యన్ నగర కార్యదర్శి ఎం. వెంకటేష్ ఏపీ బాల బి ప్రమీల పార్వతి వాణి భాస్కర్‌రాజా కాశి లక్ష్మయ్య కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి నూతన కార్యవర్గం ఎన్నిక

– వీధి వ్యాపారుల సంఘం

పట్టణ కమిటీ అధ్యక్షులుగా పి. మురళి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : వీధి వ్యాపారుల సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులుగా పి. మురళి ఎన్నికయ్యారు. వీధి విక్రయదారుల ఫెడరేషన్ శ్రీకాళహస్తి నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. పట్టణ కమిటీ అధ్యక్షులుగా పి. మురళి, ప్రధాన కార్యదర్శిగా ఎం. జనార్ధన్, కోశాధికారిగా రజని పేర్లను వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ప్రకటించారు. వీధి వ్యాపారుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గేట్ వసూళ్ళు పూర్తిగా నిషేధించాలని, వీధి వ్యాపారులకు రక్షణ కల్పించి వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేసి వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. అనంతరం నూతన శ్రీకాళహస్తి పట్టణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులుగా జనమాల గురవయ్య, అధ్యక్షులు పి. మురళి, ఉపాధ్యక్షులులుగా కన్నయ్య, రమేష్,ప్ర ధాన కార్యదర్శిగా యం. జనార్ధన్, సహాయ కార్యద ర్శులుగా ఎస్. కే.లతీఫ్, ఎం పద్మావతి కోశాధికారిగా రజనీలను సమితి సభ్యులుగా 8 మందిని ఎన్నుకున్నట్లుగా వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ప్రకటిం చారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించింది. పట్టణంలో ప్రతి వీధి వ్యాపారికి గుర్తింపు కార్డు మంజూరు, పెండింగ్లో ఉన్న రుణాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపా యాలతో కూడిన వెండింగ్ జోన్ల ఏర్పాటు కొరకు పోరాటం చేయాలని తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గకార్యదర్శి వైయస్ మణి, గోపి, మురళిపాల్గొన్నారు.

పేదలకు అల్పాహార విందు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: త్రై అమావాస్యను పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూవీధిలో గల ఎస్వీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ ఎం లక్ష్మీనారాయణ, సరిత దంపతుల ఆధ్వర్యంలో బుధవారం నిరు పేదలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... అన్నం పరబ్రహ్మం స్వరూపం అన్నారు. ప్రతి అమావాస్య రోజున నిరుపేదలకు అల్పాహార విందు, అన్నదాన కార్యక్రమం చేస్తామన్నారు. నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. అంతేకాకుండా తమ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలే కాకుండా నిరుపేదలు ఆసుపత్రికి వస్తే వారికి ఉచితంగా వైద్యం కూడా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ప్రదేశాలలో చెత్త వేస్తే చర్యలు తప్పవు

– టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : కళాశాల ప్రాంగణంలోని ఖాళీ ప్రదేశాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు బుధవారం సాయంత్రం 5 గంటలకు డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నందుగల ఖాళీ ప్రదేశంలో ఓపెన్ బూజింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ ప్రాంతం అంతా చెత్త చెదారము మున్సిపల్ సిబ్బందితో తొలగించి అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం సైబర్ క్రైమ్ సంబంధించి అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాల గ్రౌండ్ నందు ఖాళీ ప్రదేశాలలో చెత్తా చెదారం వేస్తున్నారని, ఇటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా మత్తు పదార్థాలు కలిగి ఉంటే పోలీసులకు తెలియపర్చాలన్నారు. అనంతరం సైబర్ క్రైమ్ సంబం ధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎస్‌డిపిఓ కె.ఎన్.మూర్తి, డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్, స్టూడెంట్స్ ఈవినింగ్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోషియల్ మీడియా గిరిధర్ సాయి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి అసెంబ్లీ బిజెపి నియోజకవర్గపు సోషియల్ మీడియా గిరిధర్ సాయి పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గపు సోషియల్ మీడియా గిరిధర్ సాయికి తిరుపతిలోని తాజ్ హోటల్ నందు ఘనంగా పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛాలు మరియు వెంకటేశ్వర స్వామీ వారి ప్రతిమతో గిరిధర్ సాయిని ఘనంగా సన్మానించారు. తదుపరి కేక్ కటింగ్ చేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి, చిత్తూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కె. చిట్టి బాబు, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేలాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, కోనేటి అయ్యప్ప, కటికం చెందు, సజ్జలా హరీష్, కనపర్తి రవి తేజ రాయల్, సూర బిందు కుమార్, నానీ, చైతన్య, సిద్ధూ శ్రీనివాస్, సింగమాల కుమార్,గురజాలహరీష్, సుబ్బు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

.... టాక్సీ కార్మికులకు ....

ప్రభుత్వం అండగా ఉండాలి

– సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటియుసి

విశాలాంధ్ర – తిరుపతి: టాక్సీ కార్మికుల జిల్లా మహాసభ తిరుపతి బైరాగి పట్టెడ లో గల గంధమనేని శివయ్య భవన్‌లో ఎల్. కె. నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిదులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవిలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెద్ద చదువులు చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా సొంత కాళ్లపై నిలబడదామని ప్రైవేట్ ఫైనాన్స్ వారి నుండి లోనులో ఇఎంఐ లలో వాహనాలు కొనుగోలు చేసుకుని ట్యాక్సీలు నలుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వేలాదిమందిటాక్సీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంక్షేమ బోర్డు లో 50 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆర్టిఓ ద్వారా గుర్తింపు కార్డు ఇవ్వాలని గుర్తింపు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి టోల్ గేట్ లవద్ద అలాగే పార్కింగ్ ఫీజులు రద్దు చేయాలని ఇన్సూరెన్స్ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని టాక్సీ స్టాండ్లకు స్థలాలు కేటాయించి కార్మికులను ఆదుకోవాలని మహాసభలో పలు తీర్మానాలు కూడా చేయడం జరిగింది.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టాక్సీ వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర సమితి ఏర్పాటు

– ఆఫీస్ బేరర్స్ గా 9 మంది సమితి సభ్యులుగా -10 మంది 19 మందితో సమితి ఏర్పాటు – గౌరవ అధ్యక్షులుగా ఎన్ డి రవి

అధ్యక్షులుగా ఆర్ వి రమేష్ – కార్యదర్శిగా ఎల్ కె నాయుడు కోశాధికారిగా – త్రిలోక చౌదరి ఉపాధ్యక్షులుగా – కే సురేష్.భాస్కర్. ఎస్ శంకర్– సహాయ కార్యదర్శిలుగా నాగార్జున నాయక్.నీలకంఠం. తిరుపాల్ నాయక్‌లను ఎన్నుకోవడం జరిగింది పది మంది కౌన్సిల్ సభ్యులను కూడా పిన్నుకోవడం జరిగింది. కౌన్సిల్ సభ్యులుగా రమేష్ పరమేశ్వర్ రెడ్డి అంజి నాయక్ పవన్ పాపారావు రవీంద్రనాయక్ జ్యోతి నాయుడు ఏ శ్రీనివాసులు మోహన్ గురుమూర్తిలను ఎన్నుకోవడం జరిగింది

గీత కార్మికులు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

–డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ డివిజను పరిధిలో గీత కార్మికులు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ కమిషనరు విజయశేఖర్ కోరారు. శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ డివిజను పరిధిలో గీత కార్మికులకు నాలుగు మద్యం షాపులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. నాలుగు దుకాణాలు ఈడిగ కులస్తులకు కేటాయించామన్నారు. వచ్చే నెల 5వ తేదీ సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, తొట్టంబేడు, కేవీబీపురం, శ్రీకాళ హస్తి రూరల్ లో ఒక్కొక్క షాపు చొప్పున నాలుగు షాపులను కేటాయించినట్లు తెలి పారు. ఈ నాలుగు షాపులు శ్రీకాళహస్తిపరిధిలో ఈడిగ కులస్తులకు కేటాయింపు జరిగినట్లు తెలిపారు. ఈడిగ కులస్తులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. సంబంధిత తహసీల్దారు కార్యాలయం నుంచి కుల ధ్రువీకరణ పత్రం తీసుకువచ్చి షాపులకు దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా కానీ... లేదా ఎక్సైజ్ కార్యాలయంలో నేరుగా ఇవ్వవచ్చన్నారు. రూ.2 లక్షలు ధరావత్తు చెల్లిస్తేనే అప్లికేషన్ డౌన్లోడ్ అవుతుందన్నారు. ఈ మద్యం దుకాణాలకు ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.. ఈ అవకాశాన్ని ఈడిగ కులస్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వచ్చేనెల 7వ తేదీన కలెక్టరేట్లో దరఖాస్తు చేసిన వారి సమక్షంలో లాటరీ విధానంలో అర్హులను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన తర్వాత వారి కుల ధ్రువపత్రాన్ని మరోసారి నిర్ధారణ చేస్తామన్నారు. తప్పుడు పత్రాలు సమర్పిస్తే క్రిమి నల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం హర్షణీయమన్నారు. వీటిని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు ఆయా కులస్తులు తగు చొరవ చూపాలన్నారు. ఇతర వివరాలకుశ్రీకాళహస్తి ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించా లని విజయశేఖర్ కోరారు. ఈసమావేశంలో ఎక్సైజ్ సీఐ లావణ్య, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే చర్యలుతప్పవు: సీఐ రవి నాయక్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు ఎవరైనా వేస్తే చర్యలు తప్పవని శ్రీకాళహస్తి రూరల్ సీఐ రవి నాయక్ హెచ్చరిం చారు. గుర్తు తెలియని వ్యక్తులు శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామపంచాయితీ లోని శ్రీశ్రీశ్రీ మూటాలమ్మ వారి దేవస్థానమునకు వెళ్ళు దారి నందు రోడ్డుకు ఇరు వైపులా మద్యం బాటిల్లు ప్లాస్టిక్ వ్యర్థాలను వేశారు. దీన్ని గమనించిన గ్రామస్తులు రూరల్ సిఐకి ఫిర్యాదు చేయడంతో సకాలంలో స్పందించిన రూరల్ సీఐ రవి నాయక పోలీస్ సిబ్బందితో కలిసి అక్కుర్తి టిడిపి నాయకులు కటారి శివప్రసాద్, కమకొత్తూరు ఆయకట్టు ప్రెసిడెంట్ రమేష్ నాయుడు తదితరులు కలిసి వ్యర్థాలను తొలగించి పోలీసు వారి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రవి నాయక్ మాట్లాడుతూ నిబంధనను అతిక్రమించి దేవస్థానమునకు వెళ్ళు దారి వైపున మద్యం సేవించిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందజేయాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందచేయాలని టాన్స్‌పోర్ట్స్ జిల్లా కార్యక్రమం అధికారి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలోని గర్భవతులను వైద్య పరీక్షలు చేయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయం వారీగా వైద్య సిబ్బందితో సమీక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ జ్యోతి నాగేంద్ర కుమార్, నరేష్ బాబు, ప్రకాష్, సూపర్వైజర్ మస్తానయ్యా, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు, వన్యకుల క్షత్రియ సంఘం నాయకులు బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంఘం రాష్ట్ర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ భరత్ కుమార్, ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ అధ్యక్షులు డాక్టర్ జనార్దన్, గణేష్ రెడ్డి, విఆర్ రావణ, సర్పంచ్ నగేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్వేటి నగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద గుండె జబ్బుల పై అవగాహన

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద బుధవారం గుండె జబ్బు పై అవగాహన సదస్సు డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. గుండె జబ్బుల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించడం జరిగింది. అనంతరం డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గుండె నొప్పి వచ్చిన వెంటనే తీసుకోవలసిన అవసరమైన చర్యలు గురించి వివరించారు. అదేవిధంగా కొన్ని రక్త పరీక్షలను బీపీ పరీక్షలను మరియు ఈసీజీ పరీక్షలు యొక్క ఆవశ్యకతను 45 వేల ఖరీదైన ఇంజక్షన్ మన సిహెచ్సి కార్వేటినగరం నగరం నందు అందుబాటులో ఉంటుంది అవసరమైన పేషంట్లకి ఖచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పి.శృతి టి.సత్యవాణి, డాక్టర్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధనంతో జగన్ జల్సాలు

- రూ.10 లక్షల కోట్ల అప్పు
- ఏడాదికి అసలు, వడ్డీ చెల్లింపు భారం రూ.71వేల కోట్లు
- ప్రభుత్వానికి గుది బండలా జగన్ చేసిన అప్పులు
- మీడియా సమావేశంలో పలమనేరు ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర-పలమనేరు: జగన్మోహన్ రెడ్డి తన విలాసాలు, జల్సాలకు వేల కోట్లు ప్రజాధనాన్ని దుబారా చేశారని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ లోని తన కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జగన్ ఐదేళ్ల పరిపాలనలో 10 లక్షల కోట్ల అప్పు చేసి ఆర్థిక వ్యవస్థ దివాలా తీసే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. గడిచిన ఏడు నెలలలో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలను రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. అప్పులు కూడా పుట్టని స్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇవన్నీ ప్రస్తుత ప్రభుత్వానికి గుదిబండలా మారాయని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఈ స్థాయిలో బకాయిలు చేయలేదని, తెచ్చిన అప్పులు ప్రభుత్వం ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు జల్సాలకు ఖర్చు పెట్టుకోవడం దారుణమన్నారు. తన ఐదేళ్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ అనుమతులు ఇలా ప్రతి అంశంలో పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టి టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్లు కొనుగోలు, రేషన్ బియ్యంలోను చేతివాటం చూపారని అన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు లాంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్వాకంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని ఇది ప్రస్తుత ప్రభుత్వానికి పెను భారమై ప్రజల పాలిట శాపంగా మారిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారు

విశాలాంధ్ర-గూడూరు: నకిలీ విత్తనాల వలన అన్నదాతలతోపాటు వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, సిపిఐ నాయకులు కలిసి నకిలీ విత్తనాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంట శ్రీనివాసులు రెడ్డి, సీపీఐ నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా నకిలీ విత్తనాలు, ఫర్టిలైజర్స్‌తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నకిలీ ఎరువులు మార్కెట్లో ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేస్తున్నాకూడా వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తుంటే మరోవైపు నకిలీ విత్తనాలతో అక్రమార్కులు దగా చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి శశి కుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్ర శేఖర్, సుబ్బరామ రాజు, బ్రహ్మయ్య, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ ప్రాంతంలో ముసుమూరి రమణయ్య అనే వ్యక్తికి చెందిన గుడిసెతో పాటు పక్కన ఉన్న రెండు గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయిన సంఘటన చోటు చేసుకుంది. గూడూరు అగ్ని మాపక అధికారి విజయ్ కుమార్ కథనం మేరకు బాణాసంచాకు సంబంధించిన రవ్వల వల్ల అగ్ని ప్రమాదానికి గురై గుడిసెలు కాలిపోయాయన్నారు. లక్ష రూపాయలు మేరకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. చుట్టు ప్రక్కల వారు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పుంగనూరు: రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని తాటిమాకుల పాల్యం కు చెందిన ఆదినారాయణ కుమారుడు నవీన్ కుమార్ (36) ఉదయం 9 గంటలకు ఒక ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగ నిమిత్తం మదనపల్లి కు వెళు తుండగా సుగాలి మిట్ట సమీపంలో ఎదురుగా వచ్చిన టాటా ఏసీ ఢీ కొనడంతో నవీన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం తెలియాల్సి ఉంది.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- 'పది' విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- నైట్ విజన్‌లో కల్లివెట్టు ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థుల బంగారు భవితకు పదో తరగతి పునాది. ఇక్కడ ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు వేసుకోవచ్చు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు నైట్ విజన్‌తో ప్రత్యేకచర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు వారి వంతు కృషి చేస్తున్నారు. మార్చి 17 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి మెరుగైన ఫలితాలే లక్ష్యంగా విద్యార్థులపై ఉపాధ్యాయులు బృందం మంగళవారం రాత్రి నైట్ విజన్ కార్యక్రమాన్ని మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు నాదెండ్ల మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు దాసు, వారి పాఠశాల పరిధిలోని కల్లివెట్టు, తలారివెట్టు గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటి వద్దకు రాత్రి పూట నైట్ విజన్ వెళ్ళి ఇటీవల పరీక్షలలో వారు సాధించిన మార్కులు, సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులు తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులతో వారు మాట్లాడుతూ టీ.వి.లు, సెల్ ఫోన్, ట్యాబ్ వంటి వాటికి దూరంగా పిల్లలను ఉంచాలని, మెరుగైన మార్కులు సాధించడానికి చక్కని ప్రశాంత వాతావరణం ఇంటి వద్ద కల్పించాలని సూచించారు. కష్టతరమైన సబ్జెక్టులపై కొంత ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ చదవాలని, అందుకు ఇంటి వద్ద తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయవలసింది తల్లిదండ్రులు అని వెల్లడించారు.

శ్రీ గాయత్రిలో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్పోర్ట్స్ మీట్ 2కె25 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 11 రకాల ఆటల పోటీల విజేతలకు మెమెంటోలు, మెడల్స్ 200లకు పైగా విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వడమైనది. ముఖ్యఅతిథి ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లడుతూ ఆటల వలన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చుని చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ యం.శివకుమార్ రెడ్డి, పీడీ చైతన్య, ఉద్యాయులు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

రంగయ్య నాయుడు కుటుంబాన్ని ఓదార్చిన మేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: డక్కిలి మండలం పాతనాలపాడు (కమ్మవారి పల్లి) గ్రామ పంచాయతీ చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఘట్టమనేని శ్రీనివాసులు చిన్నాన్న అయిన ఘట్టమనేని రంగయ్య నాయుడు ఇటీవల మరణించి నారని తెలుసుకొన్న వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట పాతనాలపాడు గ్రామపంచాయతీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు డక్కిలి మండల నాయకులు ఉన్నారు.

మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘం నాయకులు

విశాలాంధ్ర-చంద్రగిరి: మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించటం పై చంద్రగిరిలో దళిత సంఘాల నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ దళిత నాయకులు బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దళితుల సంక్షేమం కోసం అనేక తీర్మానాలు చేసారు. చంద్రగిరి నడిబొడ్డులో దాదా ఫాల్కే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట, దళిత సమాజం సమస్య ల పరిష్కారం కోసం చర్చించుకోవడానికి కమ్యూనిటీ భవనం నిర్మాణం, దళిత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం దళితులు అందరూ ఐక్యంగా వాటిని సాధించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి తాసిల్దార్ ఎస్ సి మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దళిత గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. దళిత గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దళితులందరూ ఐక్యంగా పోరాడి సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు వినిరిపాటి శంకర్ మందేరావు బాలసుబ్రమణ్యం అంకాలయ్య సంగీతం రామ్మూర్తి గిరిబాబు మఠంపల్లి హరి వేల్పూరు చంగల్ రాయులు అమ్ములు చంద్రమౌళి శ్రీపతి మునికృష్ణ రవిచంద్ర శంకర్ గిరిబాబు మనోహర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వసంత లక్ష్మిని సన్మానించిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: యోగాలో సమకోన ఆసనం నందు 3 గంటల 48 నిమిషాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినందు దున వెంకటగిరి పట్టణ వాస్తవ్యురాలు చింతగిం జల వసంత లక్ష్మీని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, మండల కమిటీ సభ్యులు, మహిళ, యువత, వసంత లక్ష్మి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట పాతపాలెం దళితులు నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: ఎస్ఆర్ పురం మండలం పాతపాలెం గ్రామానికి చెందిన దళితులు బుధవారం వినూత్న రీతిలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అగ్రవర్ణాల వారు దౌర్జన్యంగా మన పంట పొలాలను నాశనం చేయడం కాకుండా, మామిడి అరటి మొక్కలను ధ్వంసం చేసినట్లు ఆరోపించారు. పొలంలో ఉన్న మొక్కలను పెరిగేసారని ఆరోపిస్తూ ఆ మొక్కలతో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గుట్ట పోరంబోకును సాగు చేసుకుంటూ జీవనం చేసుకుంటున్నామని, ఈ పొలంలో మామిడి అరటి తదితర పంటలు సాగు సాగు చేసుకుంటుండగా కొందరు అగ్రకులస్తులు వచ్చి దౌర్జనంగా మొక్కలను పెరికే సారని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించి పలుమార్లు వీఆర్వో వీఆర్ఏలు మా దగ్గరకు వచ్చి పాసుబుక్కుల కోసం సుమారు లక్ష రూపాయల వరకు లంచం తీసుకున్నారని ఆరోపించారు. లంచం ఇచ్చినట్లు ఎక్కడైనా చెబితే పాసుబుక్కు ఇవ్వమని బెదిరించారని, ప్రస్తుతం ఈ భూమి సర్వహక్కులు మా వేన ని కొందరు అగ్రకులస్తులు దౌర్జన్యంగా మా భూమిలోకి చొరబడి పంట పొలాలను ధ్వంసం చేసి మా పైకి దాడికి పాల్పడినట్లు తెలిపారు. తమకు జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని వాపోయారు. లేనిపక్షంలో కలెక్టరేట్లోనే సామూహికంగా ఆత్మహత్యలకు పాల్పడతామని తెలిపారు.

పించన్లను తనిఖీ చేసిన వైద్య బృందం

విశాలాంధ్ర-సత్యవేడు: సామాజిక భద్రత పించన్ సొమ్ము పలువురు అర్హత లేని వారికి అందుతున్నట్టు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం దీనిపై తనిఖీ చేపట్టింది. ఇందులో భాగంగానే తొలత మండలంలో పెరాలసిస్, డయాలసిస్సు సంబంధించి లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్, చిన్నపాండూరు వైద్యులు డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో నెల్లూరు వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట హరిప్రసాద్, రేణుకాదేవి, డిజిటల్ అసిస్టెంట్ బాలాజీ బృందం బుధవారం పింఛన్ల తనిఖీ నిర్వహించారు. మండలంలోని కన్నవరం, పివిపురం, రాజగోపాలపురం, ఇరుగులం, పెద్దఈటి పాకం, మదనంబేడు, సత్యవేడు వన్, దాసుకుప్పం తదితర ప్రాంతాల్లో పెరాలసిస్ డయాలసిస్ లబ్ధిదారులు 14 మంది పింఛన్లను వైద్య బృందం తనిఖీ నిర్వహించారు. వీరికి సంబంధించిన సదరం సర్టిఫికేట్, వ్యాధి తీవ్రత, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను వైద్యులు పరిశీలించినట్టు ఈ సందర్భంగా దాసుపం పిహెచ్సి ఎంపిహెచ్వో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

శివరామరెడ్డికి నివాళి అర్పించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కందాటి కళ్యాణి తండ్రి చిల్లకూరు శివరామిరెడ్డి గారు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు శివరామిరెడ్డి ఉత్తరక్రియలును వారి నివాసంలో (9వ వార్డు టీచర్స్ కాలనీ) ఏర్పాటు చేశారు. ఈ ఉత్తర క్రియలకు వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శివరామిరెడ్డి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పోలమాలేసి నివాళులర్పించారు. వారి వెంట వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ ప్రాంతంలో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు శివారు ప్రాంతమైన చవట గిరిజన కాలనీలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. చవట గిరిజన కాలనీలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారుల హాజరుతో నిర్వహించిన గ్రామ సభలో స్థానికులు వారి వ్యక్తిగత, మౌలిక వసతులపై పలు అర్జీలను ఎమ్మెల్యే, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అన్యాక్రాంతమై ఉన్న పేదల భూములను విడిపించి తిరిగి వారికి అందజేసే విధంగా రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు తహసీల్దార్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎం.పి.డి.వో మధుసూదన్ రావు, అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటా: నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండునట్లు వెంకటగిరి నియోజ కవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంకు బుధవారం చేరుకోవడంతో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో నివాసం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆయా మండలాల్లో రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. అనంతరం ప్రజాదేయం క్యాలెండర్ 2025 ఆవిష్కరణను నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు.

నీటి కాలువలో పడి చిన్నారి బాలుడు మృతి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పాతపేట గ్రామంలో మూడు సంవత్సరాల వయస్సు గల బాలుడు నీటి కాలువలో పడి మృతి చెందటంతో ఆ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఉదయం తండ్రి పనులకు వెళ్ళగా తల్లి తలస్నానం చేసి వచ్చి చూసే లోపలే తమ మూడు సంవత్సరాల వయసుగల చిన్నారి తేజస్ కనిపించలేదు. ఖంగారు పడిన తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికి విచారించినా ఆచూకీ లభ్యం కాలేదు. ఉదయం 11 గంటల వరకు తనతో ఉండిన కుమారుడు కనిపించకపోవడంతో ఆ తల్లి రోధన వర్ణనాతీతం అయింది. మధ్యాహ్నం సుమారు 2.15 గంటల సమయంలో పశువుల కాపరి ఒకరు తేజేష్ ఊరి చివరి గల నీటి కాల్వలో పడి చనిపోయినట్లు తండ్రి లోకేష్ ఆచారి కి తెలపగా వారందరూ నీటి కాలువ వద్దకు హడావుడిగా పరిగెత్తికెళ్ళి చూడగా తేజేష్ అప్పటికే నీటి కాలవలో పడి మృతి చెంది ఉండటం గమనించారు. సమాచారం అందుకున్న పోలీసులు చిన్నారి తేజస్ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తేజస్ తండ్రి లోకేష్ ఆచారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి

విశాలాంధ్ర-చిత్తూరు: అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చిత్తూరు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6, 7, 8 వరకు జరుగుతున్నాయని నిరుద్యోగులతో భారీ బహిరంగ సభ కు యువత తరలిరావాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఎస్టియు కార్యాలయంలో రిషికేశవ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కత్తి రవి, నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా యువత నిరుద్యోగులు తరలిరావాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్న ఖాళీ ఉద్యోగాల గురించి ఇప్పటివరకు ఒక్క ప్రకటన కూడా చేయలేదన్నారు ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఏయే శాఖలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న విషయం ప్రకటించకుండా జాబ్ క్యాలెండర్ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తుందన్నారు. తొలి సంతకం ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి మెగా డీఎస్సీ పై పెట్టినప్పటికీ ఇంకా కార్యరూపం దాల్చలేదన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ కేలండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్గా చేసి అన్ని ప్రాంతాల వారికి అమరావతిలో ఉద్యోగాలు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు .రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధి కోసం స్వయం ఉపాధి కోసం యువతకు కల్పించిన హక్కులు కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తుందని వారు తెలిపారు ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళం నగరంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఫిబ్రవరి 6న జరిగే యువత నిరుద్యోగులతో భారీ ప్రదర్శన బహిరంగ సభకు యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ చిత్తూరు జిల్లా మహాసభలు జరిగే వరకు కన్వీనర్గా రుషికేశవ చిత్తూరు కో కన్వీనర్గా విజయకుమార్ నగరిని నియమిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రిషికేశవ్, సాయి, ప్రసాద్, మహేష్, వసంత్, సతీష్, జాఫర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్ల నిర్మాణంతో పల్లె వీధులకు మహర్దశ

విఆర్ కండ్రిగ సీసీ రోడ్లు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర-సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో ప్రతి పల్లెలోని వీధులకు సిమెంటు రోడ్లు నిర్మించనున్నట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం వెంకట రాజులకండ్రిగ గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం, లోకయ్య రెడ్డి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోనూ దసలవారీగా సిమెంట్ రోడ్లు వేస్తామన్నారు. ప్రతి పంచాయతీలోనూ మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.దీంతోపాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో గోకులం నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే మండలంలో దాదాపు 51 గోకుల నిర్మాణాలు పూర్తయినట్టు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గోకుల నిర్మాణాలు పాడి రైతులకు వరమన్నారు.తద్వారా పాడి రైతులకు జీవనోపాధి మెరుగవుతుందన్నారు. అలాగే గతంలో మంజూరు ప్రారంభం కానీ టిటిడి కళ్యాణ మండపం, దాసుకుప్పం బైపాస్ నిర్మాణాలకు సంబంధించి దృష్టి సారించడం జరిగిందన్నారు. టీపీ కోట రోడ్డు నిర్మాణం సంబంధిత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. అంతకుమునుపు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, పలువురు అధికారులతో కలిసి వెంకట రాజుల కండ్రిగలో రెండు లక్షల ఇరవై మూడు వేల రూపాయల ఉపాధి నిధులతో వెచ్చించి నిర్మించిన పాడిరైతు రఘురామయ్యకు సంబంధించిన గోకులానికి ప్రారంభోత్సవం చేశారు.అలాగే దాదాపు 5 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు నూతన సిమెంట్ రోడ్లకు శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, ఉపాధి ఇన్చార్జ్ ఏపీవో లోకమ్మ, ఇంచార్జ్ ఆర్ఐ సురేష్, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ భాను ప్రకాష్, విఆర్ కండ్రిగ సర్పంచ్ సుజాత సుధాకర్రాజు, అల్లప్పగుంట సర్పంచ్ బాబు, టిడిపి నాయకులు మురళి (చికెన్ చిన్న) శశిమోహన్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, శివానందం, మాజీ సర్పంచ్ మోహన్,రమణ, హేమభూషణం, నారాయణ, సుబ్రహ్మణ్యం రాజు, ఆనంద్, అరుల్ నాదన్, జనసేన నాయకుడు రూపేష్ కుమార్, బాలమురళీకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-కుప్పం: మంద కృష్ణ మాదిగ చిత్రపటాన్ని తీసుకుని ర్యాలీగా వెళ్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి సంబరాలు జరుపుకున్నారు. మంద కృష్ణ మాదిగకి కేంద్ర ప్రభుత్వము 76వ గణతంత్ర దినోత్సవంరోజున పద్మశ్రీ అవార్డు ఇచ్చిన శుభసందర్భంగా కుప్పం నియోజకవర్గ ఎంఎస్పి సీనియర్ నాయకులు వెంకటేష్ మాదిగ, రామకుప్పం ఎం ఎస్ పి మండల అధ్యక్షులు గోవిందప్ప మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ స్వీట్లు పంచుతూ టపాకాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి ఇంచార్జ్ రాజ్ కుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎ,బి,సి,డి వర్గీకరణ కోసం 1994 జులై 7వ తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించిన దినం నుంచి 30 సంవత్సరాలు నిరంతరం పోరాటం చేస్తూనే సామాజిక న్యాయం కోసం కూడాపోరాటం చేస్తూ నిరంతరం జాతి ప్రయోజనాల కోసమే కాకుండా ఎన్నో పథకాలకు సృష్టికర్త అయ్యి మరెన్నో ప్రజల సమస్యల పైన న్యాయమైన పోరాటాలు చేస్తూ మంద కృష్ణ మాదిగ అన్న గారి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రకటించడం దేశంలోని మాదిగ మరియు మాదిగ ఉపకులాల వారు గర్వించదగ్గ విషయము అని అన్నారు. ఈకార్యక్రమంలో పాపన్న మాదిగ, మద్దిరాల సుబ్రహ్మణ్యం మాదిగ, జయప్ప మాదిగ, రామకృష్ణ మాదిగ, ఉదయ్ కుమార్ మాదిగ, వెంకటేష్ మాదిగ, అమర్నాథ్, ముత్తు, బాబు, వెంకటస్వామి, శంకర్ గణేష్, అల్లు అర్జున్, తులసి, సుబ్రమణి, భాస్కర్, మని తదితరులు పాల్గొన్నారు.

దళిత రమణయ్య మృతికి కారకులను అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: భూ వివాదములో దళితనాయకుడు సదుం రమణయ్య మృతికి కారణమైన అగ్రకుల పెత్తందారి పవన్ కుమార్ రెడ్డి ని వెంటనే అరెస్ట్ చేయాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వీ.మునిరత్నం డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేర్ పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు మణి అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సదుం రమణయ్యకు, పవన్ కుమార్ రెడ్డికి తగాదాలు ఉన్నప్పటికి భూమి మాత్రం వదలకుండా రమణయ్య సాగు చేసుకుంటుంటే దాన్ని జీర్ణించుకోలేని అగ్రకుల పెత్తందారి రమణయ్య పై విరుచుకుపడటం సిగ్గు చేటన్నారు. ఇరువురులకు తగాదాలుంటే గ్రామ పెద్దల ద్వారా పంచాయతీ నిర్వహించి సమస్య పరిష్కరించుకోకుండా తన అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శించిన పవన్ కుమార్ రెడ్డి వృద్ధుడని చూడకుండా ఆగ్రహంతో నెట్టడం ఏమిటని నిలదీశాడు. అధికార, కుల అహంకారంతో ఒక పేద కుటుంబ యజమాని మరణించడంతో ఆ కుటుంబం అనాథలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సదుం రమణయ్య మృతి విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి మృతికి కారకుడైన పవన్ కుమార్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినముగా శిక్షించాలన్నారు. సమాజంలో ఎక్కడ కూడా దళితులకు రక్షణ కరువైందని చట్టాలు ఉన్నప్పటికీ తప్పు చేసేవానికి చుట్టాలై దళితులను కాటేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పెద్ద దిక్కును కోల్పోయిన మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, శివ, గుర్రం సుబ్రహ్మణ్యం, గంగిరెడ్డి, జనార్ధన్, శ్రీనివాసులు, ఆనంద్ ,సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ-ఐసాన్ పరిశ్రమ వితరణతో

ప్రభుత్వ బాలికల హైస్కూలుకు కొత్త హంగులు

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమ ఐసాన్ ఆటో పార్ట్స్ ఇండియా సత్యవేడు ప్రభుత్వ బాలికల హైస్కూల్ లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన వివిధ విద్యా వసతులను ఐసాన్ మేనేజింగ్ డైరెక్టర్ యసనోరి సకావే, శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. సమకూర్చిన విద్యా వసతులలో బహుళ ప్రయోజన సమావేశ మందిర నిర్మాణం,మరుగుదొడ్లు,సిక్ రూమ్ మరమ్మతులు, వంట గది మరమ్మతులు మరియు అదనపు పైకప్పు నిర్మాణం,క్రీడా మైదానం అభివృద్ధి, కళాశాల ఆవరణ చుట్టూ మొక్కలు నాటి, మొక్కలు పెంచేందుకు నీటి పైప్ లైన్, కుళాయిలు ఏర్పాటు చేశారు. విద్యా వసతుల కోసం సీఎస్సార్ కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఐసాన్ మేనేజింగ్ డైరెక్టర్ యసనోరి సకాయి ఆనందం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని విద్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు అవుతామనని చెప్పారు. ఐసాన్ పరిశ్రమ సీఎస్సార్ చొరవను ప్రశంసించిన నిరీషా సన్నారెడ్డి, విద్య, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో శ్రీసిటీ ఫౌండేషన్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువు, క్రీడల్లో రాణించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఐసాన్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ యూచి టొమిట, కోఆర్డినేటర్ తోషిహిరో సనా, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ గోపాల్, డిప్యూటీ మేనేజర్ గ్లోరీ, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ పాల్గొన్నారు. విద్యా వసతుల ఏర్పాటు పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.

మొదట దేశం, తరువాత పార్టీ, నేను చివర!

- రోటరీ కృషి వల్లే 99 శాతం పోలియో కేసులు తగ్గాయి

- 41వ జ్ఞాన క్రియ సమ్మేళనం, జిల్లా సమావేశంలో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రోటరీ క్లబ్ కృషి వలన ప్రపంచ వ్యాప్తంగా పోలియో కేసుల సంఖ్య 99 శాతం తగ్గాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతి శిల్పారామం నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 29, 30 తేదీలలో నిర్వహిస్తున్న జ్ఞాన క్రియ సమ్మేళనం 41వ జిల్లా సమావేశంలో మొదటి రోజు ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ కు సంబంధించిన ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ కృషి వలన దేశం, ప్రపంచ వ్యాప్తంగా 99 శాతం పోలియో కేసులు తగ్గాయని, వారు చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. ఈ రోజు తిరుపతి నందు కలియుగ వెంకటేశ్వర స్వామి కొలువున్న ప్రదేశంలో ఈ సమావేశం నిర్వహించడం శుభపరిణామమని తెలిపారు. మన రాయలసీమ, కడప జిల్లా, ప్రొద్దుటూరుకు చెందిన వ్యక్తి రోటరీ జిల్లా గవర్నర్ గా ఎన్నికైన సాదు గోపాల కృష్ణ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోటరీ ద్వారా దేశ, ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని, ప్రతి ఒక్కరిలో మంచి చెడు అనే గుణాలు ఉంటాయని అవి మంచికి వాడాలని తెలిపారు. అలాగే మనం దేశం మొదట, పార్టీ తరువాత, నేను చివర అనే సిద్ధంతంతో ముందుకెళ్లాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు వారి స్వార్థం కోసం కాకుండా దేశం కోసం ఆలోచించాలని అప్పుడే దేశం బాగుంటుందని, ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు రావాలని తెలిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఇలా సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు వస్తున్నారని, వారు కూడా మంచి మంచి కార్యక్రమాలు చేపట్టాలని, అలా చేయడం వలన గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కు సంబంధించిన ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్టు

- ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు పార్కింగ్ చేసిన బైక్లను చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన కొల్లాగుంట చెక్పోస్టు వద్ద బుధవారం చోటు చేసుకుంది. నగరి డీఎస్పీ ఎస్.ఎండీ అజీజ్ కథనం మేరకు వివరాలిలా... కార్వేటినగరం సర్కిల్ పరిధిలోని వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లి పంచాయతీ వావిళ్ల చేను గ్రామానికి చెందిన సుబ్రమణ్యం కుమారు వై.చంద్రబాబు బైక్ మెకానిక్ గా పని చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు పార్కింగ్ చేసిన వాహనాలను ఎంచుకుని తన సొంత ద్విచక్రవాహనంలో వచ్చి తన వాహనాన్ని అక్కడే ఉంచి అతను ఎంచుకున్న వాహనాన్ని అపహరించి అనంతరం తన వాహనాన్ని తీసుకెళ్లి తక్కువ ధరలకే అమ్మి సొమ్ముచేసుకుని జల్సాలకు పాల్పడుతూ వచ్చాడు. దీంతో చోరీకి గురైన వాహన యజమానులు తమకు ఇచ్చిన పిర్యాధు మేరకు సీసీ పుటేజీలను పరిశీలించాం. అయితే వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న చంద్రబాబు కొల్లాగుంట చెక్పోస్టు వద్ద సీ.ఐ హనుమంతప్ప, ఎస్.ఐ రాజ్కుమార్ తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను గుర్తించి పరారీ అయ్యేందుకు యత్నించాడు. దీంతో చంద్రబాబును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడంతో ఆరువాహనలను చోరీ చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు డీఎస్పీ వెల్లడించారు. అదేవిధంగా వాహనాలు 1 లక్ష 25 వేల రూపాయలని విలువ చేస్తుందని డిఎస్పి తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన పోలీస్ సిబ్బందికి డీఎస్పీ రివార్డును అందించి, సీ.ఐ హనుమంతప్ప, ఎస్.ఐ రాజ్కుమార్ను అభినందించారు. గ్రామాల్లో సారా అమ్మకాలు, గంజాయి వంటి అక్రమ వ్యాపారాలు జరుగుతున్నట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.

జాతీయ రహదారి పెండింగ్ పనులను పరిశీలించిన ఆర్డీవో రామ్మోహన్

విశాలాంధ్ర - చంద్రగిరి: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి నిర్మాణ పనులు పనపాకం వద్ద భూ సేకరణ సమస్యతో పెండింగ్ పడిన స్థలాన్ని తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ పరిశీలించారు. బుధవారం సాయంత్రం పనపాకం మెయిన్ రోడ్డు వద్ద చంద్రగిరి రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించి, స్థలాన్ని సర్వే చేయించారు. జాతీయ రహదారి పనులకు భూ సేకరణ లో రైతులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లు నష్టపరిహారం చెల్లించడంతో స్థల వివాద సమస్య పరిష్కారం అయిందని ఆర్డీవో తెలిపారు. ఆ స్థలంలో నివాస గృహాలను రైతులు ఖాళీ చేశారా లేదా దేవాలయానికి జాతీయ రహదారి నిర్మాణానికి ఏమైనా ఇబ్బంది వస్తుందా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఎలాంటి సమస్యలు లేవని రెవెన్యూ అధికారులు సర్వే చేసి తెలపడంతో రెండు వారాలలో పెండింగ్ బడిన జాతీయ రహదారి పనులను ప్రారంభిస్తామని ఆర్డీవో తెలిపారు. అలాగే చంద్రగిరి రెవిన్యూ లెక్క దాఖలాలోని సర్వే నెంబర్ 1513/8 సంబంధించిన 0.47 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న విషయంపై ఆర్డీవో రామ్మోహన్ స్పందించి వెంటనే ఆ స్థలం ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఏ.శివరామ సుబ్బయ్యను, ఆదేశించినట్లు చెప్పారు. రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉన్న చంద్రగిరి-అనుపల్లి ప్రధాన రహదారిగా అనుకొని ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించకపోతే కఠిన చర్యలు తప్పు అని రెవిన్యూ సిబ్బందిని హెచ్చరించారు. అలాగే చంద్రగిరి మండలంలో ఇసుక, మట్టి అక్రమ రవాణా జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో పత్రికలలో కథనాలు వస్తున్నా రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారని రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే సురేష్ బాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కాసులిచ్చుకో...రికార్డులు తీసుకో...!

ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రికార్డులు

సీ.మల్లవరంలో బరితెగించిన సచివాలయం ఉద్యోగులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సీ.మల్లవరం పంచాయతీలో సచివాలయం ఉద్యోగులు బరితెగించారు. ప్రైవేటు వ్యక్తులకు అనాధికారికంగా రికార్డులను అప్పగిస్తున్నారు. కార్యాలయంతో సంబంధం లేకుండ ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన రికార్డులను బీరువాలో నుంచి తీసుకుని వెళ్తున్నారు. దీని వెనుక వేలాది రూపాయల వ్యవహారం నడుస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో పలుమార్లు ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రికార్డులను అనాధికారికంగా అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నా ఎలాంటి ఆధారం లేకపోవడంతో సర్పంచ్, వార్డు సభ్యులు మిన్నకుండిపోయారు. మంగళవారం మధ్యాహ్నం సచివాలయంకు ప్రైవేటు వ్యక్తులు నవీన్, షావలీలు వచ్చారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ సీటుకు వెనుక ఉన్న బీరువాను తెరిచారు. రెవెన్యూ విభాగంలో అత్యంత కీలకమైన పంచాయతీకి సంబంధించిన హౌసింగ్ రిజిష్టర్ను చేతిలోకి తీసుకున్నారు. రికార్డులోని కొన్ని ఫోటోలు తీసుకున్నారు. జిరాక్స్ కోసం పేపర్లు పట్టుకెళ్లేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న సర్పంచ్ మొక్కల భారతి సచివాలయంకు వచ్చారు. అప్పటికే హౌసింగ్ రిజిష్టర్ చూస్తున్న నవీన్, షావలీని ప్రశ్నించారు. రికార్డులు ఎందుకు తీశారని నిలదీశారు. దీంతో రికార్డులను అక్కడే వదిలి నవీన్, షావలీ పరార్ అయ్యారు.ఈ ఘటనపై సర్పంచ్ భారతి జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రికార్డులను అందించిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దళిత రైతులకు పరిశోధన కేంద్రం అండ...!

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కేఆర్ ఠాగూర్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: దళిత రైతులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక వ్యవసాయంపై శిక్షణ అందించేందుకు వ్యవసాయ పరిశోధన కేంద్రాలు అండగా ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కేఆర్ ఠాగూర్ తెలిపారు. పెరుమాళ్లపల్లిలోని చెరుకు పరిశోధన కేంద్రంలో బుధవారం షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక పథకం 2024-25 లో భాగంగా జిల్లాలోని ఎస్సీ రైతులకు చెరుకులో మెలైన యాజమాన్యం, బెల్లం తయారీలో మెలుకువలు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి రైతులు విచ్చేశారు. వారికి చెరుకు సాగు, మేలైన విత్తనాల ఎంపిక, సస్యరక్షణ చర్యలు, తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, బెల్లం తయారీ విధానాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు శిక్షణ కల్పించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం తయారు చేసిన పంచదార శాతం అధికంగా ఉండి,దిగుబడి ఎక్కువ అందించే విత్తనాలపై అవగాహన కల్పించారు. యూరియా, పొటాష్, వర్మీ కంపోస్టు, స్పెయర్లు, జీవన ఎరువులు, కలుపు మందులను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సరళ, కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగమణి, డాక్టర్ వసంత, డాక్టర్ శ్రీవల్లిదేవి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాలికలకు కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజక వర్గం స్థాయిగా బాలికలకు కబాడీ టోర్నమెంట్ వెంకటగిరి పోలిసు శాఖ వారిచే విశ్వోదయ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు ఫిబ్రవరి 01 తేది మరియు 02వ తేదిన జరగనుంది. ఈ కబాడీ టోర్నమెంట్ ఫిబ్రవరి 01 తేదిన ఉదయం 08.00 గంటలకు మొదలవుతుంది. ఈ కబడ్డీ టోర్నమెంట్ నందు గెలిచిన బాలికలకు మొదటి బహుమతిగా రూ.15 వేలు, మరియు షీల్డ్ సర్టిఫికెట్, రెండవ బహుమతిగా రూ. 10 వేలు మరియు షీల్డ్ సర్టిఫికెట్, మూడవ బహుమతిగా రూ. 5 వేలు మరియు షీల్డ్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.వి.రమణ తెలిపారు. కావున వెంకటగిరి నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని గవర్నమెంట్ స్కూల్స్ మరియు ప్రైవేట్ స్కూల్స్ నందు చదువుచున్న 16సంవత్సరాల వయస్సు లోపు ఉన్నటువంటి బాలికలు టీమ్స్ ఇవ్వగలరు. కావున వెంకటగిరి పోలిసు శాఖ నిర్వహిస్తున్న ఈ కబాడీ టోర్నమెంట్ ను అందరూ విజయవంతం చేయగలరు. వెంకటగిరి పట్టణ పుర ప్రముఖులకు మరియు వెంకటగిరి ప్రజలకు విజ్ఞప్తి అందరూ ఫిబ్రవరి 01 తేది మరియు 02వ తేదిన వెంకటగిరి పోలీస్ శాఖ వారిచే నిర్వహిస్తున్న ఈ కబాడీ టోర్నమెంట్కు విచ్చేసి, ఈ కబాడీ టోర్నమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంకటగిరి పోలీసులు కోరారు.

పాల దిగుబడి కోసమే పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని కొండయ్య గారి పల్లి పంచాయతీలో గ్రామం నందుగ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఈనెల 31వ తేదీ వరకు అన్ని పంచాయతీల్లోనూ శిబిరాలు నిర్వహిస్తారని పుంగనూరు అసిస్టెంట్ డైరెక్టర్ మనోహర్ తెలిపారు. పుదిపట్ల పశువైద్యాధికారి దినేష్ రెడ్డిఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు చుట్టుపక్కల గ్రామ పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో పశువులను 360 శిబిరానికి తరలించారు. ప్రథమ చికిత్సలు గర్భకోశ వ్యాధులు చూడి పరీక్షలు ముడత చర్మవ్యాధి నివారణకై జాగ్రత్తలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పాడి అభివృద్ధికై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రెండో విడతగా గొర్రెలకు మేకలకు నట్టాల నివారణ మందును పంపిణీ చేశారు. లేగ దూడలకు నటల నివారణ మందులు త్రాపించడం జరిగింది వైద్య శిబిరం నందు మినరలను మిక్చర్ మేత మేయుట మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఏహెచ్ఎలు సుకన్య కుమారి కీర్తన తదితరులు పాల్గొన్నారు.

నాడు అధ్వానం... నేడు ఆహ్లాదకరం

మాట ఇచ్చిన నెల రోజుల్లోనే వసతిగృహంలో మరమ్మతులు

ఇప్పటికే నాలుగు సంక్షేమ వసతి గృహాలు ఆధునీకీకరణ

త్వరలో మరో మూడింటికి మరమ్మతులు - ఇది బొజ్జల మార్కు పాలన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఎన్నికల ముందు సాంఘీక సంక్షేమ వసతి గృహాలను పరిశీలించిన శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అక్కడ పరిస్థితులను, విద్యార్థులను ఎదుర్కొంటున్న బాధలను చూసి చలించిపోయారు. ఐదేళ్లలో వైకాపా పాలనలో చేసింది ఇదా? అంటూ నిలదీశారు. విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారంటూ అప్పటి ప్రజాప్రతిన్యిధిని దుమ్మెత్తిపోశారు. దోచుకోవడం, దాచుకోవడంలో శ్రద్ధ అభివృద్ధిపైన లేదంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. తాను అధికారంలోకి వస్తే వీటిని నెలల్లోనే బాగు చేస్తానంటూ శబధం చేశారు. అంతేకాకుండా పలు వసతిగృహాలు పరిశీలించి అక్కడికక్కడే విద్యార్థులకు హామీ కూడా ఇచ్చారు. నాడు తండ్రి మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏదైన మాట ఇస్తే ఆయన దాన్ని పూర్తి చేసేంతవరకు విశ్రమించరనే పేరు ఉంది. అచ్చం ఆయన లాగే ఆయన తనయుడు సైతం ఇచ్చిన హామీ మేరకు ఆరునెలల్లోనే నాలుగు సంక్షేమ వసతి గృహాలను బాగు చేసి చూపించారు. మరో మూడిం టిని బాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు.శ్రీకాళహస్తి నియోజక వర్గంలో సంక్షేమ వసతిగృహాల గురించి గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. సంక్షేమ పథకాలు అమలు ముసుగులో విద్యార్థులకు ఏం చేయాల్సిన అవసరం లేదనే విధంగా వ్యవహరించింది. ఎండకు, వానకు విద్యార్థులు వసతిగృహాల్లో దారుణమైన బాధలను పడేవారు. చలికాలంలో కనీసం కిటికీ తలుపులు కూడా లేకుండా ఇబ్బందులు పడేవారు. ఎన్నికల ముందు ప్రజల్లో విస్తృతంగా తిరిగిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి నియోజ కవర్గంలో విద్యార్థుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార ధ్యేయంగా నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజక వర్గంలోని నాలుగు సంక్షేమ వసతి గృహాలను పూర్తిగా మరమ్మతులు చేయిం చారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా చేసి వారు హాస్టళ్లలో ఇబ్బం దులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. కార్పొరేట్‌కు దీటుగా వీటిని తయారు చేయిస్తున్నారు.

మోడల్ హాస్టల్‌గా బాలికల వసతిగృహం: పట్టణంలోని ఎస్వీ ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న వసతిగృహాన్ని రెండు నెలల క్రితం ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఇక్కడ వసతులు దారుణంగా ఉన్నాయని ఉండలేకపోతున్నామని ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా సౌకర్యాలు కూడా లేవని తెలియజేశారు. దీంతో ఆయన తాను రెండు నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నెలలోపే వసతిగృహాన్ని మరమ్మతులు చేయించారు. అంతేకాకుండా మరుగుదొడ్లు, కిచెన్ విద్యార్థులకు కావాల్సిన వాటిని ఏర్పాటు చేశారు. వీరికి కంప్యూటర్లు, బెడ్లు, ఆర్వో వాటర్‌ప్లాంట్, వాషింగ్ ఏరియా, కిచెన్ ఏరియా వంటివి ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. పేద పిల్లలు ఎంతో దూరం నుంచి చదువుకునేందుకు వస్తుంటారని వీరికి కనీస వసతి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలోనే ఇక్కడ వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత దీని గురించి ఏ నాయకుడు గానీ ఏ ప్రభుత్వం గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. తిరిగి ఆయన తనయుడు ఎమ్మెల్యేగా అయిన వెంటనే దీన్ని బాగు చేసి మోక్షం కల్పించారు. బొజ్జలకు ఇచ్చిన మాట తప్పడని పేరుండేది. ఆయన లాగే ఆయన తనయుడు కూడా ఇచ్చిన మాట ప్రకారం నడుచుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు, టీడీపీ నాయకులు, కూటమినేతలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివయ్య సేవలో పద్మశ్రీ సుభాష్ పాలేకర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీకే దక్షిణ భారత సాధకుడు విజయరామ్ జీ, ఎస్వీయూ ఎన్ఎస్ఎస్, మీడియా కో-ఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ, డాక్టర్ గంగాధర్, ఏరియా హాస్పిటల్ మాజీ చైర్మన్ రామకృష్ణ, రామ్ జీ పాల్గొన్నారు.

జయహో భారత్...

జీఎస్ఎల్‌వి-ఎఫ్ 15 రాకెట్ గగనతల ప్రయోగం విజయవంతం - అంబరాన్నంటిన శాస్త్రవేత్తల సంబరాలు

- సైన్స్ ఫెయిర్ నందు ప్రతిభ చూపిన సూళ్లూరుపేట ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి

షార్ కేంద్రంలో వందో ప్రయోగమైన జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: ఇస్రో భారత అంతరిక్షంలో మరో మైలురాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని షార్ నుంచి తన వందో ప్రయోగమైన జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ ను నేటి బుధవారం ఉదయం 6.23 గం.లకు రోదసిలోకి సక్సెస్ ఫుల్‌గా దేశీయంగా రూపొందించిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపి భారత కీర్తిని మరింత ఇనుమడింప చేసింది. జిఎస్ఎల్వి-ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను సిబ్బందిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ అభినందించారు. ఇస్రో తన వందో రాకెట్ ప్రయోగం శ్రీహరికోట షార్ - సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ నుండి చేపట్టిన నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణంలోని విద్యార్థినీ విద్యార్థులు సుమారు 500 మందిని గ్యాలరీ నందు వీక్షించే విధంగా ఏర్పాటుతో, అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ దంపతులు సైన్స్ ఫెయిర్ నందు అద్భుతమైన ప్రతిభ కనబరచిన సూళ్లూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.కె ఆఫ్రీద్ 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ హిమ హన్సిని పదవ తరగతి విద్యార్థినిని ఇస్రో రాకెట్ ప్రయోగ వీక్షణకు తమతో పాటు తీసుకుని వెళ్లారు. అబ్బురపరిచే విధంగా ఇస్రో తన వందో రాకెట్ బుధవారం ఉదయం తెల్లవారుజామున 6.23 గం.లకు షార్ శ్రీహరికోట నుండి గగనతలంలోకి విజయవంతంగా పంపిన కార్యక్రమాన్ని వారు వీక్షించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ మరియు డైరెక్టర్ షార్ సైంటిస్ట్ ఎ.రాజరాజన్ మరియు శాస్త్ర వేత్తల బృం దానికి శుభాకాంక్షలు తెలిపి చైర్మన్, డైరెక్టర్ షార్ వారితో కలిసి ఫోటోలో పాలుపంచుకున్నారు. భారత కీర్తిని ప్రపంచ పటంలో ఉన్నత స్థానంలో నిలుపుతున్న ఇస్రో మరియు వారి బృందాన్ని కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూళ్లూరుపేట కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

మొగలి ఆలయం అభివృద్ధికి చర్యలు

వీర జవాన్ కుటుంబానికి అండగా ఉంటాం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: బంగారు పాల్యం మండలం మొగలి ఆలయం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా బంగారుపాళ్యం మండలం మొగలి ఆలయాన్ని పూతలపట్టు శాసన సభ్యులు కె.మురళిమోహన్ తో కలసి వెళ్ళి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని పురాతన శివాలయంను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం టేకుమంద జెడ్ పి హైస్కూల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, ఆటస్థలం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరగా ఈ అంశాన్ని పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. పూతలపట్టు శాసన సభ్యులు మురళిమోహన్ మాట్లాడుతూ మొగలి ఆలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. బంగారుపాళ్యం మండలం ఎగువరాగిమాను పెంటకు చెందిన వీర జవాన్ కార్తీక యాదవ్ కుటుంబాన్ని ఆదుకుంటామని, జిల్లా కలెక్టర్ వారు పంపిన ప్రతిపాదనల మేరకు కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందజేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని, 5 ఎకరాల వ్యవసాయ పొలంనకు సంబందించిన పట్టాను వీర జవాన్ కర్మ క్రియలు చేసే రోజున అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం

ఎర్రజెండా నీడన ఉంటేనే పీడిత వర్గాలకు న్యాయం : సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని... ఎర్రజెండా నీడన ఉంటేనే పీడిత వర్గాలకు న్యాయం జరుగు తుందని భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం గోపి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు నిధులు ఇవ్వడంతో పాటు... నిర్మాణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఈ డిమాండు సీపీఐ మాట కాదని... సాధారణ ఎన్నికల సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ ఇచ్చారు. చంద్రబాబు చెప్పిందే తాము అడుగుతున్నాం తప్ప... కొత్తగా ఏమీ అడగడం లేదన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకు ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పడం అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఒక సెంటు, రెండు సెంట్లు ఇచ్చినటువంటి స్థలాలన్ని పరిశీలించి వారికి కూడా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్దే ఇళ్ల నిర్మాణం చేయిస్తామన్నారు. ప్రభుత్వం వద్ద నిధులకు కొరత లేదని... బడ్జెట్ సైతం రూ.2.94లక్షల కోట్లు కేటాయించారన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చిన తరువాత మిగతా హామీలపై ప్రభుత్వాన్ని నిలదీద్దామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అర్హులైన మహిళలకు నెలకు రూ.1,500 వంతున ఆర్థిక సాయం చేస్తామని చంద్రబాబు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని... ఆయన అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్నప్పటికీ హామీలు అమలు చేయలేదన్నారు. చంద్రబాబు మాట తప్పడం మామూలేనని విమర్శించారు. ఈ హామీలన్నీ నెరవేర్చాలని ఆయన డిమాండు చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలో లేనపుడు ఒకమాట... అధికారంలోకి వచ్చాక ఒకమాట చెబుతారన్నారు. ఏమైనా నిలదీస్తే నిధులు లేవని... వైసీపీ హయాంలో జగన్ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేశారని చంద్రబాబునాయుడు చెబుతున్నారన్నారు. ఖజానా విషయం తమకు తెలియదని... ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఇక ఇళ్ల స్థలాలు సాధించే వరకు ఎర్రజెండా వదలకూడదని ఆయన పేదలకు పిలుపునిచ్చారు. పేదలు తమ ఇంటి స్థలాలు ఇతరులకు విక్రయించకూడదని సూచించారు. జగన్ హయాంలో పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటన్నర సెంటు వంతున ఇచ్చిన స్థలాలు ఎందుకు కొరగాకుండా పోయాయన్నారు. ఎన్డీయే కూటమి ఎన్నికల హామీ మేరకు పేదలకు గ్రామీణ ప్రాంతాల్లోమూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున స్థలాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ గుర్తు చేయడానికే ఈ నిరసన చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే గ్రామ, వార్డు సచివాలయాలు, మండల స్థాయిల్లో ఇంతకు మునుపే పేదలచే వినతిపత్రాలు అధికారులకు ఇచ్చామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు నిరంతరం పోరాటం చేయాల్సి ఉందన్నారు. పోరాటం చేస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తిలో వివిధ వర్గాలకు చెందిన పేదలు సుమారు లక్ష కుటుంబాల వరకు ఉన్నారని... వీరందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఈ వర్గాల పేదలు ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాల విషయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చించేందుకే ఈ పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజన్, నగర కార్యదర్శి గోపి, ధర్మయ్య, శ్రీకాళహస్తి గ్రామీణ కార్యదర్శి మించల శివకుమార్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, శీను, చందు, మణి, రమేష్ పాల్గొన్నారు.